# న్యాక్‌లో శిక్షణ పొందిన యువతకు ఉపాధి అవకాశాలు

- హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ మధుశేఖర్
- న్యాక్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ



శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లను అందజేస్తున్న హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్

భీమ్‌గల్, అక్టోబర్ 7: న్యాక్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకున్న 125 భవన్ నిర్మాణ కుటుంబ ఆధారిత మహిళలకు 125 కుట్టుమిషన్లు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ మధుశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రేమలతా సురేందర్‌తో కలిసి శనివారం పంపిణీ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు 523 (ఎలక్ట్రీషియన్, మేస్త్రీ, ప్లంబర్) సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడంతో అనేక మంది యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని అన్నారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన అనేక మంది ప్రైవేట్ సంస్థల్లో పాటు స్వయంగా ఉపాధి పొందుతున్నారన్నారు. రెండేండ్లుగా శిక్షణలో భీమ్‌గల్ న్యాక్ సెంటర్ రాష్ట్రంలో ప్రథమంగా నిలుస్తోందని అన్నారు. సెంటర్ ప్రారంభించినప్పటి నుంచి టైలరింగ్ విభాగంలో 281, ఎలక్ట్రీషియన్‌లో 523 ,మేస్త్రీలు విభాగంలో 743 , ప్లంబర్‌లో 32, పెయింటర్ 20 మొత్తం 1476 మందికి శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సత్యపాల్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్.ప్రభాకర్, వైస్‌చైర్మన్ భగత్, కౌన్సిలర్లు నర్సయ్య, సతీశ్, ప్రసాద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ సెంటర్ ఇన్‌చార్జి దిలీప్, శ్రీకృష్ణ, రుచిత, ఓంకార్, దీపక్ పాల్గొన్నారు.



శ్వేతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

## పీజీ సీటు సాధించిన వైద్య విద్యార్థినికి సన్మానం

బోధన్, అక్టోబర్ 7: వైద్యవిద్యలో హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కళాశాలలో జనరల్ ఫిజిషియన్‌లో పీజీ సీటు సాధించిన పట్టణానికి చెందిన పూజారి శ్వేతను ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆయన సతీమణి ఆయేషా ఫాతిమాతో కలిసి సన్మానించారు. శ్వేత ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నాయకుడు పూజారి లింగం కుమార్తె. కార్యక్రమంలో శ్వేత తండ్రి, సీనియర్ నాయకుడు పూజారి లింగంతోపాటు బీఆర్ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, ఎడపల్లి ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, కుర్నాపల్లి ఎంపీటీసీ రామిరెడ్డి పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే షకీల్ విరాళం

బోధన్ రూరల్, అక్టోబర్ 7: పెగడాపల్లి గ్రామంలో శ్రీ మహలక్ష్మి ఆలయ నిర్మాణానికి బోధన్ ఎమ్మెల్యే షకీల్ రూ.లక్ష విరాళాన్ని అందించారు. శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మయ్య గారి సంజీవ్‌కుమార్ చేతుల మీదుగా గ్రామస్తులకు అందించారు. సర్పంచ్ గుండారం శంకర్, సొసైటీ చైర్మన్ రాజారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## కులసంఘాలకు నిధుల ప్రొసీడింగ్ కాపీల అందజేత

మాక్లూర్, అక్టోబర్ 7: చిక్లీ గ్రామానికి చెందిన రజక సంఘం, ఒడ్డెర సంఘం సభ్యులకు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి శనివారం నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. రజక సంఘానికి రూ.5లక్షలు, ఒడ్డెర సంఘానికి రూ.5లక్షల ప్రొసీడింగ్ కాపీలను సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు దిమేరి శ్రీకాంత్ సంఘాల సభ్యులు ప్రసాద్, రాకేశ్, రాజేందర్, నితిన్, ఎల్లయ్య, ప్రసాద్, గంగాధర్, రాజు, అచ్యుత్, ఎర్రన్న, సాయినాథ్ పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఏర్గట్ల, అక్టోబర్ 7: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణానందం తహసీల్దార్ యూసుఫ్‌తో కలిసి మండల కేంద్రంలో శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జక్కని మధుసూదన్, సర్పంచులు గుల్లె లావణ్య, భీమనాతి భానుప్రసాద్, పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు జైనుద్దీన్, అర్ఐ సదానంద్ పాల్గొన్నారు.

**భీమ్‌గల్‌లో**

భీమ్‌గల్, అక్టోబర్ 7: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం 42 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు కన్నె సురేందర్ అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ గున్నాల భగత్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, కౌన్సిలర్ బోరు లింగం, బొదిరె నర్సయ్య, సతీశ్‌గౌడ్, షమీం బేగం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ

ఏర్గట్ల, అక్టోబర్ 7: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచి పోతాయని ఎంపీపీ కోలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణానందం అన్నారు. మండల కేంద్రంలో ముదిరాజ్ పెద్ద రెండ్ల సంఘ భవనం వద్ద రూ. 4లక్షలతో అదనపు గది నిర్మాణానికి, నడ్పి రెండ్ల సంఘ భవనం వద్ద రూ.మూడున్నర లక్షలతో అదనపు గది నిర్మాణానికి, రెండ్ల చిన్న సంఘ భవనం వద్ద రూ.6లక్షలతో అదనపు గది నిర్మాణానికి భూమి పూజ చేశారు. బట్టాపూర్‌లో రూ.5లక్షల వ్యయంతో చర్చి ప్రహరీ, తాళ్లరాంపూర్‌లో లక్షన్నర వ్యయంతో హై మాస్ట్ లైట్ల ఏర్పాటుకు, ఏర్గట్లలో నాల్గున్నర లక్షలతో మూడు హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు, తొర్తిలో రెండు హైమాస్ట్ లైట్లు, గుమ్మిర్యాల్‌లో ఒక హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు వారు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ సల్ల లావణ్య, మండల కోఆప్షన్ మెంబర్ అస్రాప్, బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడ్ గంగారాం నాయక్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావి పనులు ప్రారంభం

ముప్కాల్, అక్టోబర్7: మండలంలోని నల్లూర్ గ్రామంలో జడ్పీటీసీ బద్దం నర్సవ్వా నర్సారెడ్డి, ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డి శనివారం రైతు బజార్ ప్రకృతి వనం, గంగపుత్ర సంఘం ఆవరణలో నూతన బోరువెల్ పనులను ప్రారంభించారు. సర్పంచ్ జక్కుల సుగుణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పల్లికొండ రఘునాథ్, నల్లూర్ ఉప సర్పంచ్ స్రవంతి నవీన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ

బోధన్ రూరల్, అక్టోబర్ 7: సాలూర మండలంలోని మందర్న గ్రామంలోని యువకులకు స్పోర్ట్స్ కిట్లను శనివారం బోధన్ ఎంపీపీ బుద్దెసావిత్రి రాజేశ్వర్ అందజేశారు. మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సన్న, మందర్న సర్పంచ్ గంగాధర్, నాయకులు ఉన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



మైథిలిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాల్కొండ, అక్టోబర్ 7: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని మైథిలి సౌత్‌జోన్స్ సబ్‌జూనియర్ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రత్యేకాధికారి జి.భవాని శనివారం తెలిపారు. ఈనెల 6 నుంచి 8 వరకు తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి జిల్లాలో నిర్వహించనున్న పోటీల్లో తెలంగాణ బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిని పీఈటీ స్రవంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మగ్గిడి విద్యార్థుల ఎంపిక

ఆర్మూర్, అక్టోబర్7: ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-14, 17జోనల్ వాలీబాల్ చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపిన మగ్గిడి ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం హరిత శనివారం తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎం హరిత, పీఈటీ తొర్లికొండ మధుసూదన్ యాదవ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## నీటిపారుదల శాఖ వర్క్‌షాప్‌లో చోరీ



చోరీ సామగ్రితో వెళ్తున్న ఆటోను పట్టుకున్న స్థానికులు

మెండోరా, అక్టోబర్7: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిపారుదల శాఖ డ్యామ్ వర్క్‌షాప్‌లో శనివారం ఉదయం చోరీ జరిగింది. ప్రాజెక్టుపై తరుచూ కొనసాగే వరదగేట్ల మరమ్మతులు, కాలువల మరమ్మతులు వివిధ రకాల పనుల్లో ఉపయోగించే పాడైన ఇనుప వస్తువులను వర్క్‌షాప్ గోదాంలో నిల్వ చేస్తారు. కొద్ది రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు స్థానికుల సాయంతోనే చోరీకి పాల్పడుతున్నారని ఎస్సారెస్పీ అధికారులు అంటున్నారు. నెల రోజుల క్రితం మెండోరా పోలీస్‌స్టేషన్‌లో సుమారు రూ.6 లక్షల విలువైన ఇనుప వస్తువులు చోరీకి గురైనట్లు అధికారులు ఫిర్యాదు అందజేశారు. చోరీలపై ఎస్సారెస్పీ అధికారులు సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం దొంగలు ఆటోలో డ్యామ్ గేట్లకు సంబంధించిన వివిధ ఇనుప వస్తువులను తీసుకెళ్తుండగా సిబ్బంది వెంబడించారు. దీంతో ఆటో ఎస్సారెస్పీ కార్యాలయం వద్ద డివైడర్‌కు ఢీకొట్టి పక్కనున్న మురుగుకాలువ వైపు కొరిగిపోయింది. స్థానికుల సాయంతో దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

## స్వరాష్ట్రంలోనే గ్రంథాలయాల అభివృద్ధి



భూమిపూజ చేస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్

రెంజల్, అక్టోబర్ 7: ఉమ్మడి రాష్ట్రంలో ఆశించిన మేరకు నిధులు లేక ఇరుకుగా, అద్దె, ఇరుకు భవనాల్లో గ్రంథాలయాలు కొనసాగాయని, కొట్లడి సాధించుకున్న స్వరాష్ట్రంలో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఆరుట్ల రాజేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతన భవన నిర్మాణానికి ఆయన భూమిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్‌కుమార్, జడ్పీటీసీ విజయ, ఎంపీపీ రజిని, ఎంపీడీవో శంకర్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు అనిల్, ప్రభాకర్, గ్రంథపాలకుడు సంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తీరు మార్చుకోవాలి

**అధికారుల తీరుపై ఎంపీపీ అసహనం**



మాట్లాడుతున్న ఎంపీపీ లావణ్యా లింగాగౌడ్

బాల్కొండ, అక్టోబర్7: మూడు నెలలకోకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు సమయానికి హాజరు కావడం లేదని, గత సమావేశాల్లో ఎన్నిసార్లు చెప్పినా స్పందన కరువైందని ఎంపీపీ లావణ్య వెంకటేశ్ అసహనం వ్యక్తం చేశారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ లావణ్య అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించాల్సి ఉండగా మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైంది. 12:52 గంటలకే సమావేశం ముగిసింది. సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఏఈ వినీత్ మాట్లాడుతూ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎంఈవో రాజేశ్వర్ మాట్లాడుతూ మన ఊరు-మన బడిలో భాగంగా నాగపూర్, జలాల్‌పూర్, బోదేపల్లి గ్రామాల్లో పనులు పూర్తయ్యాయన్నారు. కొన్ని శాఖల అధికారులు పనుల ప్రగతి వివరాలను పూర్తిగా చదివి వినిపించలేదు. సమావేశంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, తహసీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, ఎంపీటీసీలు ఈపీ నారాయణ, కవిత, శ్యామ్, ఏఈవో నిహారిక, వివిధ గ్రామాల సర్పంచులు నోముల రవి, భూస సునీత, ఏపీవో ఇందిరా, కోఆప్షన్ ఫయాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రెంజల్, అక్టోబర్ 7: సీసీ రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని జడ్పీటీసీ విజయా సంతోష్ గుత్తేదార్‌ను ఆదేశించారు. శనివారం బోర్గాం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ వాణి సాయిరెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రెంజల్ విండో చైర్మన్ మొహినుద్దీన్, ఉప సర్పంచ్ ఫెరోజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సర్కారు దసరా కానుక

రెంజల్, అక్టోబర్ 7: నీలా గ్రామంలో శనివారం దసరా కానుకగా సర్కారు రెండు జతల దుస్తులను అందజేసిందని సర్పంచ్ గౌరాజీ లలిత రాఘవేందర్ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు రెండు జతల దుస్తులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రాఘవేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.